
హైరాటల్ సరోవరలో కాఫీ త్రాగి టాంక్‌బండ్ మీదుగా నడుస్తూ, "...పిచ్చి కుదిరితేగాని పెళ్లి గాదు-పెళ్ళియైతేగాని పిచ్చి కుదరదన్నట్టు-ఉద్యోగం దొరికితేగాని నా పెళ్ళి జేయనంటారు నాన్న-నాకేమో ముందు పెళ్ళి జేసికుంటే మంచి ఉద్యోగం తేలిగ్గా దొరుకుతుందనిపిస్తుంది ....." అంటూన్న నన్ను చారి అడ్డుకుని, "ఆవేశపడకురా రాజూ! నిదానంగా ఆలోచించి చూడు. మీ నాన్న అన్నదాంట్లో నాకు తప్పేమీ కనిపించడంలేదు......" అంటూ అనునయంగా చెప్పసాగాడు, "ఉద్యోగం దొరక్క ముందే నీవు పెళ్ళిజేసికుంటే నీ పరిస్థితి ఎలాగుంటుందో కాస్త ఆలోచించుకో-మీరిద్దరూ సినిమాకైనా, మరింకెక్కడికైనా వెళ్ళాలన్నా మీ నాన్నను డబ్బులడగాలి...అంతెందుకు ఆమెకు నీవు స్వతంత్రించి ఓ నాలుగణాల మల్లెపూలు కూడా కొనలేవు తెలుసా! పోనీ నా విషయం చూడరాదూ......"

"నేను నీ అంత అదృష్టవంతుణ్ణి జేరిన ఆర్నెల్లకే పెళ్లి-అందుకే నువ్వు కాదురా. నీకేం ఎంచక్కా చదువు పూర్తి ఎన్ని కబుర్లైనా చెబుతావు..." అసహ య్యైన మూడు నెలలకే ఉద్యోగం-అందులో నంగా అన్నాను.

"వేడి వేడి కాఫీ త్రాగినందుకంత వాడిగా మాట్లాడకురా, తళతళా మెరుస్తున్న ఈ హుస్సేన్‌సాగర్ నీటిని చూసి, దానిపైనుండి వీస్తున్న చల్లని గాలిని అనుభవించైనా చల్లబడు" అంటూ నవ్వాడు చారి.

"నీకంతా నవ్వులాటగానే వుంటుంది! ఫస్ట్‌క్లాస్‌లో ఇంజనీరింగ్‌పాసైనా రెండేళ్ళుగా నిరుద్యోగిగా నేను పడుతున్న బాధ నీకు తెలియదు..." అంటూన్న నాతో, "అదికాదురా! నీ బాధను నేనర్థం చేసికోగలను-కానీ దీనికి



తోడు నీవిప్పుడు పెళ్ళి జేసికుంటే ఇంకొన్ని బాధలను కోరితెచ్చుకున్నట్టు అవుతుందేమో'' అన్నాడు చారి.

''పద—ముందా బెంచీ మీద కూర్చుందాం. నీకు చెప్పాల్సింది చాలావుంది'' అని వెళ్ళి అక్కడ కూర్చుని నా మనసులోని బాధనంతా చారికి చెప్పి చివరికి ''...ఇప్పుడు చెప్పు చారీ! నాకు నచ్చిన అమ్మాయిని వెతుక్కొని ఆ కృష్ణకాంత్, సుధాకర్‌లలా నా పని సాధించు కోవాలనుకోడం మంచిపని కాదా? రోజూ అన్ని రకాల పేపర్లూ తిరగేసి వాంటెడ్... వాంటెడ్ అని వున్న ప్రతి ప్రకటనను చదివి వాళ్ళడిగినట్లల్లా అన్ని ఫార్మాలిటీస్ పూర్తిచేసి అప్లై చేయడం—అందులో ఏవో కొన్నింటికి కొంతకాలానికి ఇంటర్‌వ్యూకాల్స్ వచ్చిచావడం...ఎప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ కొరకు ఎదురు చూడడం—అవి కాస్తా ఏ రికమెండేషన్ వాడికో దొరకడం ... ఛఛ ఈ జీవితంతో నేనెంతో విసిగిపోయాను...అందుకే నేనీప్రయత్నం చేస్తున్నాను ... గెలుస్తాననే నమ్మకం తప్పకుండా వుంది — నీ సాయం వుంటే...'' అంటూ ఆగాను.

''తప్పకుండా రాజా! నువ్వడగడమూ నేను చేయకపోవడమునా!... నువ్వు ఉద్యోగం కొరకింత వర్రీ అవుతున్నప్పుడు ఇలాచేస్తే ఓ విధంగా బాగానే వుంటుందేమో. ఇంతకీ ఈ విషయంలో నావల్ల నీ కెలాటి సాయం కావాలి ?''

''అదేరా! నాకు కోరికైతే వుందిగానీ దాన్ని తీర్చుకునే దారి ఏదో తెలీడం లేదు ... అంతకన్నా ఇంకేం చెప్పను ''

చారి గ్రహించుకుని నవ్వుతు, ''ఔర్రా! అమ్మాయిలను, బజార్లో పెట్టి అమ్మరుగా... దానికేంగానీ రేపు ఆదివారమేగా! నువ్వు భోంచేసి పదిన్నరకల్లా మా యింటి కొచ్చేయి ... నీ సమస్యకో పరిష్కారం ఆలోచిస్తాను ఆలోగ ... '' అంటూ వాచ్ చూసుకుని ''వస్తాన్రా! రాధ నా కొరకు వెయిట్ చేస్తూంటుంది — ఓ చోటికి వెళ్ళాలని ప్రోగ్రాం వేసికున్నాంలే...''

''సారీ! మీ ప్రోగ్రామ్‌కు నావల్ల డిలే య్యిందేమో ... నీతో ఇంకాస్సేపు గడిపితే వదిన నన్నూ నిన్నూ కూడా తిడుతుందేమో ...వస్తా'' అంటూ నవ్వి 'లిబర్టీ' వైపు నడిచాను!

ఆ మర్నాడు పదిన్నరకల్లా కోఠీలో దిగి చారి ఇంటికి వెళ్ళేసరికి, ''రా వో యి! నీ గురించే రాధతో చర్చిస్తున్నాను'' అంటూ లోనికి ఆహ్వానించాడు.

రాధ నన్నుచూసి మందహాసం చేసింది!

నాక్కాస్త కోపం వచ్చింది; ''ఏదో ఫ్రెండువికదా సాయం జేస్తావేమోనని నీకు చెబితే ఈ విషయం అందరికీ చెప్పేస్తావా'' అనేశాను.

''అరె! అలా వస్తూనే కోప్పడకురా బాబూ! అలా సావకాశంగా కుర్చీలో కూర్చో. నీ విషయం అందరికీ ఎందుకు చెబుతాను? నాకు నేనై ఎంతగా తలను బ్రద్దలు చేసికున్నా లాభం లేకపోవడంతో-ఏదో రచయిత్రీమణి అని పేరు తెచ్చుకుంది గదా నీ విషయంలో ఈవిడగారికి ఏదైనా ఐడియా తట్టకపోతుందా అని చెప్పాను'' అంటూ ఆగాడు చారి.

''ఆ తర్వాత'' ఆతృతగా ప్రశ్నించాను.

''ఆ తర్వాత జరిగింది చెప్పుకోడం సిగ్గుచేటు... ఏదో ఫ్రెండువి కదా అని నీతో చెబుతున్నాననుకో...'' చిలిపిగా రాధనో సారి చూసి చెప్పసాగాడు. ''అప్పుడు ఈవిడ గారు, 'సరే! నేనలా సోఫాలో కూర్చుని మీ రాజా సమస్యా పరిష్కార మార్గం అన్వేషిస్తాను... ఆ లోగా మీరీ వంటపని ముగించేయండి' అంటూ చేతిలో వున్న పప్పుగరిటెను నాకిచ్చి''

''ఇంకా నయం! 'గరిటెతో ఒకటిచ్చి'... అనలేదు'' అంటూ రాధ చా రి ని చు ర చు రా చూసి, ''అయినా మీ మాటలేం రాజా నమ్మడులెండి. అతనికి తెలుసు నే నెలాటి దాన్నో... కద రాజా!''అంది.

నేను జవాబు చెప్పేలోగానే చారి అందుకుని, ''అవును వాడెందుకు నమ్ముతాడు! ఇతర్ల ముందెప్పుడు నువ్వు 'ఆదర్శ గృహిణి' పోజు పెడుతుంటావుగా...'' అన్నాడు రాధను కవ్విస్తూ.

శృతిమించి రాగాన పడుతుందేమోనని నేను రాధతో,''అదుసరేగాని వదినా! నా విషయంలో మీ కేమైనా ఐడియా...''అంటూ అడుగబోయేసరికి...

''అదిసరే అంటే ఏమిటీ అర్థం? ఆయనన్నవన్నీ ని జ మ నే నా'' అ నే సిం ది రాధ తీవ్రంగా!

'ఇదేమిట్రా భగవంతుడా! పురుముఉరిమి మంగలం మీద పడ్డట్టు'...అనుకుని చిత్తరపోయాను.

''మా వాణ్ణలా హడల గొట్టకు రాధా! 'ప్ర ఖ్యా త ర చ యి త్రి శ్రీ మ తి అనూరాధ నిజంగానే ఒక ఆదర్శ గృహిణి!' అని పేపర్లో రేపొక స్టేట్‌మెంట్ ఇచ్చేస్తాను గాని...వాడి సమస్యను తీర్చ డా ని కి నీవు వేసిన ప్లాను చెప్పేయి...''అన్నాడు చారి,

''రాజా! నీ కెలాటి అమ్మాయి కావాలో నువ్వు ముందే నిర్ణయించుకుని పేపర్లో ఓ ప్రకటన వేయించేయి''అంది.

''అంటే! మీరనేదేమిటి! మేట్రిమోనియల్ కాలమ్‌లో...''

''అబ్బే! అ ది కా దు రా! నీవు ఉద్యోగం కొరకెన్ని పాట్లు పడ్డావో— ప డు తు న్నా వో చెప్పేసరికి ఈ ర చ యి త్రి గా రి బు ర్ర లో చటుక్కున ఓ ఆ లో చ న తట్టిందట...'' కొంటెగా అంటున్న చారితో.

''అబ్బబ్బ! కాస్సేపు మీరూరుకుందురూ'' అంటూ నా వంక చూస్తూ, ' మేట్రిమోనియల్ కాలమ్‌లో వేయించడం కన్నా పేపర్లో పెద్ద అంకెలలో 'వాంటెడ్...వాంటెడ్'అని వేసున్నట్టుగా...వేస్తే బావుంటుందికదా.''

''బాగనే వుంటుంది కానీ కేవలం దానికే చాలా డబ్బు ఖర్చైపోతుందేమో...''అన్నాను.

కండరాలను కూడా మార్చవచ్చు!

సోవియట్ వైద్యుడు అలెగ్జాండర్ స్తుదిత్‌స్కీ, జంతువులలో కండరాల మార్పిడి చే య వ చ్చు న ని తెలుసుకున్నారు.

శరీరంలో గా య ప డి న, సరిగా అభివృద్ధి చెందని అవయవాలను, కండరాలను, శస్త్ర చికిత్స ద్వారా మార్పిడిచేసి పునరుద్ధరించడమనేది ఎక్కువగా ఆచరణలో పెట బడుతోంది. చర్మము, ఎముకలు, ర క్త నా ళా ల భాగాలు మొదలయినవి మా ర్పి డి చేయబడుతున్నాయి. అయితే కండరాలను మార్పిడి చేయడం సాధ్యం కాదని ఇటీవల వరకూ భా వి ం చ బడుతూ వుంది ఇప్పుడది సాధ్యమేనని, అలా అతికించబడిన కొత్త కండరం మా మూ లు గా నే పని చేయగలదని స్తుదిత్‌స్కీ రుజువు చేశారు.

## ●●●●అవనిలో అతివల ప్రజ్ఞ!

### ప్రపంచం !

★ కొత్తగా సిగరెట్లు కాల్చడం అలవాటు చేసుకుంటున్న యువతరంలో అమ్మాయిలదే అగ్ర తాంబూలం అని విదేశాలలో జరిగిన పరిశీలనలో తేలింది !

### భారత్

★ భారత్‌లో అతి కష్టమైన పరీక్షలలో ఒకటైన ఐ. ఏ. యస్. కి గత సెప్టెంబరు, నవంబరు నెలల మధ్య జరిగిన పరీక్షలలో 154 మంది పాస్ అయారు. వారందరిలో కిరణ్ బతురా అనే అమ్మాయి ప్రథమురాలుగా వచ్చింది. ఈ అమ్మాయికాక మరి 25 మంది అమ్మాయిలుకూడా ఉత్తీర్ణులయ్యారు.

### ఒక గ్రామంలో

★ ఊళ్లోని మగవారంతా పెళ్లికి పట్నానికి వెళ్లగా, సాయుధులైన 12 మంది దొంగలు మధురకు సమీపానగల ఒక ఊరుమీద పడ్డారు. అక్కడి స్త్రీలంతా ముందు కంగారుపడినా, అందులో ఒకామె ఒక దొంగను పట్టుకొంది. ఇంకొక ఆమె అతడిని కొట్టి చంపేసింది (కత్తిపీటతో కాబోలు !) దాంతో మిగిలిన దొంగలు హడలిపోయి, ఆయుధాల్ని పారేసి, పారిపోయారు !

### చైనా, జపాన్

★ జపాన్ గృహిణి శ్రీమతి జంకోతాబే (36 సం.) ప్రపంచంలో అతి క్లిష్టమైన, ఎత్తైన పర్వత శిఖరం ఎవరెస్ట్‌మీద పాదంమోపిన ప్రథమ మహిళ అయింది. మరి 11 రోజుల తరువాత చైనావారు తమ ఆడపడుచు శ్రీమతి ఫాన్‌దాగ్ ఎనిమిదిమంది పురుషులతో ఆ శిఖరాన్ని ఎక్కినట్లు ప్రకటించారు. ఈ చైనావారు శిఖరాన్ని ఉత్తరదిక్కునుండి ఎక్కారనీ, ఇలా కష్టతరమైన ఉత్తర దిక్కునుండి ఎక్కిన ప్రథమ మహిళ ఫాన్‌దాగ్ అనికూడా చైనావారు ప్రకటించారు !

### ఒక స్కూల్లో

★ హైదరాబాద్ (పాకిస్తాన్) లో ఒక గవర్నమెంటు బాలికల కాలేజీకి చెందిన 80 మంది బాలికలు 2 గంటలపాటు, హోరా హోరీని చేతులు నొప్పి పెట్టేవరకు ప్రిన్సిపాల్ గదిమీదకు రాళ్లు రువ్వి, ఫర్నిచర్‌ను విరగగొట్టేశారు.

కారణం ? విద్యార్థినీ సంఘ ఎన్నికలు !

### ఒక దాంపత్యంలో

★ నవ దంపతులు ఇసానియా గ్రామంనుండి తరలి వెళుతున్నారు. దారిలో బందిపోటు దొంగలు అడ్డగించి, పెళ్లికొడుకు కాళ్లు చేతులు కట్టేశారు. బంధువులంతా పారిపోగా, పెళ్లికూతురు—అచ్చం సినిమాలోలా—దొంగలతో స్నేహం నటించి, వారి తుపాకీ లాక్కొని గాలిలోకి పేల్చగానే దొంగలు పారిపోయారు. భర్త కట్లువిప్పి, ఇంచక్కా ఖాం అని అత్తవారింటిలో అడుగుపెట్టింది పెళ్లికూతురు.

—బి. శ్రీదేవి

అంతర్జాతీయ మహిళల సంవత్సరం ●●●●●●●

"దానికేం ఫర్వాలేదు. నీవు దాని గురించేం ఖర్చుపెట్ట నవసరం లేదు ..." అంటున్న రాధతో, "నాకు మీవద్దనుండి తీసికోడం కూడా యిష్టంలేదు" అన్నాను సీరియస్‌గా.

"ఐ పిటీ యూ రాజా! నీ పెళ్ళి ప్రకటన కొరకు రాధ డబ్బు ఇస్తుందనుకున్నావా! అసలు తన నవలలకు, కథలకు వస్తున్న

## వధువు కావలెను !

డబ్బు నాక్కూడా ఇవ్వదే ... ..." రాధ తనను కోపంగా చూట్టంతో ఆపేశాడు చారి!

"నువ్వు ప్రతిసారి ఉద్యోగాల కొరకు అప్లై చేస్తున్నప్పుడు ఐదు రూపాయలో పది రూపాయలో పోస్టల్ ఆర్డరుకూడా జత పరుస్తావుగా ..."అంది రాధ నాతో.

నాకేమీ అర్థం కాలేదు! 'దానికీ దీనికీ ఏం సంబంధం?" అడిగాను.

"అదికాదు రాజా! ఉద్యోగాల ప్రకటన లాగే వేయదల్చుకున్నాం గాబట్టి దాన్లో వారేవేమి కోరుతారో అలాటివే మనమూ కోరాలి ... అంటే మన ఈ ప్రకటనలోకూడా '...అభ్యర్థులందరూ పదిరూపాయల పోస్టల్ ఆర్డర్ జతపర్చాలి. ఒక ఫుల్ సైజ్ ఫోటో ఒక పాస్‌పోర్ట్ సైజ్ బస్ట్‌ఫోటో వాటిపై అభ్యర్థుల సంతకాలతో సహా పంపాలి ...' వగైరా వగైరా నిబంధనలన్నీ మనమూ పెడదాం" అంది రాధ.

"మరి ఎస్.సి. అండ్‌ఎస్.టి. అభ్యర్థులకు అన్ని జాబ్స్‌లో రిజర్వేషన్ వున్నట్లే మన ఈ ప్రకటనలోను వుంచుదామా" కొంటెగా అడిగిన చారితో

"అవును వుంచుదాం ..." అంది రాధ!

"అవునా రాజా! వాళ్ళను చేసుకుంటే నీకు ప్రభుత్వం ఓ గోల్డుమెడలు, కాస్త డబ్బు, పొలము, ట్రాన్సిష్టరు వగైరా వగైరాలెన్నో ఇస్తుంది! విష్ యు గుడ్‌లక్" అన్నాడు చారి చిలిపిగా!

గతుక్కుమన్నాను నేను! "కాని వదినా నాకు...నాకు..."

"నీకు ఎస్.సి. ఆర్ ఎస్.టి. అమ్మాయిని చేసికోడం ఇష్టం లేదంటావు అంతేనా... వీరిని తీసికోడాని కిష్టపడని కొన్ని కొన్ని కంపెనీలు 'రిజర్వ్‌డ్ కోటాలో తీసికోడానికి తగిన అర్హతలు గల ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు దొరకని పక్షంలో ఆ పోస్టులకు ఇతర్లని కన్సిడర్ చేస్తాము' అనికూడా ప్రకటించేస్తారు ... మనముకూడా అలాగే చేద్దాం" అంది రాధ.

"ఏమిటి పోస్టులంటోంది రాధ. ఇంతకీ నీ వెందర్ని చేసికోదల్చుకున్నావ్రా? ఒకత్తెను చేసుకునే నేనెన్ని కష్టాలు పడుతూంటే మరి నీవెందర్ని చేసికొని ఇంకెన్ని కష్టాలు పడతావో గదా ప్చ్ ప్చ్" అని నామీద జాలిపడ్డాడు చారి.

"ఓ! అయామ్ సారీ! ఒకటే పోస్టని రాయాలి" అంది రాధ.

"మరి రాజా! నీ కెన్నేళ్ళ అనుభవమున్న అమ్మాయి కావాలి"

"కనీసం రెండేళ్ళు ..." అంటూ చీర చెరుగును నోటి కడ్డం పెట్టుకుంది రాధ!

"ఇలా పట్టపగలే మీరిద్దరూ ఒక్కటై

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం !



హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు హస్తవ్రాతకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ రండి.

డా.దేవర, ఫోన్:651,మార్వాడిగుడివద్ద, తెనాలి బ్రాంచి 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

**1975 76 ఫలితాలు**

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేని పువ్వు పేరు లేదా అక్షరం పేరు వ్రాతం తెల్పండి 12 వెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/- లకే (Rs. 5/- only) తెల్పబడతాయి.

**"DESTROYER"**

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూరిగ తొలగిస్తుంది తిరిగి రాకుండ నివారిస్తుంది

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ ఉన్న చర్మంవలె ఉంచుతుంది చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడి 1కి రు. 3 లు పోస్టేజీఅదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు.8—00

**UNITED COMMERCIAL CO,**
**(A. M. W. 7/75)**
**Beat No. 32, Flat Door 3884x**
**Ambala Cantt - 133001 (N. I.)**

*68 సంగా దేశఖ్యాతిగాంచిన*

**నారసింహలేహ్యము**

శిలాజిత్, పసిడాసిస్త్రీ, రజితము, కంకుమపువ్వు, మొ. అనేక వస్తు సముదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది. 1 డబ్బా ఖరీదు రు. 6.75 పోస్టేజి అదనము.

**పి. కె. ఏ. అండ్ కో.,**

పేరిదేపి, ప్రకాశం జిల్లా.

పెద్ద క్యాటల్గు, వైద్య సలహా ఉచితము. ఏజన్సీలు ఇవ్వబడును.

Suvarna


# వధువు కావలెను !

నన్ను పూల్‌ని చేయడం నాకు నచ్చలేదు..." అన్నాను చిర్నవ్వుతో.

"అప్పుడప్పుడు నువ్వు భలేగా జోకుకుంటావే! నవ్వమంటావా" అడిగాడు చారి.

ఇంతలో రాధ "సరే అయితే మన ప్రకటనలో 'అనుభవంలేని ఫ్రెష్ వాళ్ళు మాత్రమే అప్లై చేయాలి' అని కూడా ప్రకటిద్దాం" అంది

"మరి కులం, గోత్రం, రంగు, బరువు, ఎత్తు వగైరాల గురించి ఏం రాసే బావుంటుంది" అడిగాడు చారి

"'వాటి గురించి పట్టింపులేమీ లేవు' అని రాద్దాము అంది రాధ

ఇక నే నూరుకోలేకపోయాను !

"వదినా! మీరు విశాల భావాలుగల ప్రఖ్యాత రచయిత్రి తిమణే గావచ్చు కానీ నేను సామాన్యుడిని. ఈ విషయాలపై నాకు పట్టింపుంది మీ ధోరణి చూస్తే నాకే ఏమనుగునో, పాత చింతపండునో కట్టబెట్టే లాగున్నారు" అన్నాను ఆవేశంగా.

'నీ రెండేళ్ళ నిరుద్యోగ పర్వంలో నువ్వొక్కటి గ్రహించినట్టు లేవు రాజా! ఏ ఉద్యోగ ప్రకటనలోను ఇలాటి విషయాలపై పట్టింపు వున్నట్టు ప్రకటించరు" చెప్పింది రాధ.

"కాని ఇది మామూలు ఉద్యోగ ప్రకటన కాదు నాక్కావలసిన వధువు కొరకు ప్రకటన" అన్నాను.

"ముందు నే చెప్పేది పూర్తిగా విను" అంటూ చెప్పసాగింది రాధ, "అలా ప్రకటించరుగానీ చాలాచోట్ల చివరికి ఆ తీసికునేవాడు కాస్తా తన ప్రాంతపు మనిషినో, తనకులపు వాడినో తీసికుంటాడు గుట్టుచప్పుడు గాకుండా ... అలాగే నీవుకూడా..."

"అర్థమైంది వదినా" అంటూ నవ్వాను ఆవిడ పరిశీలనా శక్తికి అబ్బురపడుతూ! ఇక ప్రతి పాయింటును చర్చించటం అనవసర మనిపించి, "మీ మీద నాకు పూర్తి నమ్మకముంది వదినా! అన్ని విషయాలు ఆలోచించి ప్రకటనను రాసి ప్రచురింప జేయండి" అని కాస్సేపు నాకిష్టమైన కొన్ని పాత హిందీ పాటలను వాళ్ళ రికార్డ్ ప్లేయర్‌లో విని, చారికి బుల్‌బుల్ తరంగ్‌పై కొన్ని పాటలను వినిపించి—కాఫీ టిఫిన్ అక్కడే దట్టంగా పట్టించి ఇంటికి తిరిగివచ్చాను.

* * *

ఆ తర్వాత ఆదివారం మూడు ప్రముఖ దినపత్రికలలో ప్రచురింపబడిన 'ఆ' ప్రకటనను చదవగానే రాధ అందులో వయః పరిమితిని రాయడం మర్చిపోయినట్టు గమనించాను. రెండ్రోజుల తర్వాత చిక్కడపల్లిలో చారి కనిపించినప్పుడు 'స్వరాజ్ హోటల్'లో కత్నలొక్కొళ్ళి కాఫీకి ఆర్డరిచ్చి రాధ ఆ ప్రకటనలో వయః పరిమితులను రాయడం మర్చిపోయిందని చెప్పగానే వాడు నవ్వేస్తూ "మరేం ఫర్వాలేదురా పెళ్ళీడుకున్న అమ్మాయిలు తప్ప ఇంకెవరు అప్లై చేస్తారు వాటికి" అనేశాడు. కాని ...

వచ్చిన అప్లికేషన్లను పరిశీలిద్దామని ఆ తర్వాతి ఆదివారం వాళ్ళింటికి వెళ్ళేసరికి తెల్లబోయాను! అప్పటికే వచ్చిన నలభైఏడు అప్లికేషన్లలోను ముప్ఫై మంది ముప్పై ఏళ్ళనుదాటినవారే! అందులో ఒకావిడకు 45 ఏళ్ళట! ఆవిడ రాసుకున్న వయస్సే 45 యైతే ఇక నిజమైన వయస్సెంతో! "అప్పుడే నీరు కారిపోకురా! అప్లికేషన్లు పంపుకోడానికి మనం పెట్టిన గడువు తీరడానికింకో వారముందిగా! గడువు తేదీ దగ్గర పడుతూన్నప్పుడు నువ్వెన్నెన్ని ఉద్యోగాలకు అప్లై చేశావో ఒక్కసారి గుర్తు తెచ్చుకో. అసలు సగభాగం అప్లికేషన్లు ఆఖరితేదికే వస్తాయి తెలుసా" అని ధైర్యం చెప్పాడు చారి.

వాడు చెప్పినట్టే ఆ తర్వాతి ఆదివారానికల్లా అంటే గడువు తీరిపోయిన మర్నాటికల్లా—వచ్చిన మొత్తం అప్లికేషన్ల సంఖ్య 147! ఆరోజు నేను రాగానే రాధ సంతోషంతో, "చూడు రాజా! పోస్టల్ ఆర్డర్ల మూలంగా మనకు 1470 రూపాయలొచ్చాయి!" అంది.

"అన్ని వచ్చాయని మురిసిపోతే చాలదు ... వాళ్ళకు ఏయే రోజుల్లో పెళ్ళిచూపులు ఏర్పాటు చేయాలో కూడా ఆలోచించాలి! మొత్తంమీద మనవాడు 147సార్లు పెళ్ళిచూపుల కెళ్తాడు. ఆ తతంగం ముగిసేసరికి మన వాడికి ఈ 1470 రూపాయలు గాక తనే ఇంకో 1470 రూపాయలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందేమో!" అనేసరికి నేను తెల్లబోయాను! ఇంతవరకు నేనాకోణం

నుంచి ఆలోచించనే లేదు!

"వదినా! ఇప్పుడెలా?..." అన్నాను రాధతో ఖంగారుగా!

"రాజా! నీ వింతవరకు ఎన్ని ఉద్యోగాలకు అప్లై చేశావు. వాటిలో ఎన్నింటికి ఇంటర్వ్యూకాల్స్ వచ్చాయి" అడిగింది రాధ.

"సుమారు వంద ఉద్యోగాలకు అప్లై చేశాను...తొంభైకి పైగానే ఇంటర్వ్యూ కాల్స్ వచ్చాయి" అన్నాను వెంటనే.

"మరి ఇంటర్వ్యూకి ఆయా కంపెనీలకు నీ వెళ్ళావా లేక ఆ కంపెనీ వాళ్ళే మీఇంటి కొచ్చి ఇంటర్వ్యూ చేశారా" అడిగింది గంభీరంగా!

ఆవిడ చెప్పదల్చుకున్న దేమిటో నాకు అర్థమైపోయింది.

"కాని! కంపెనీల వాళ్ళకైతే పెద్ద పెద్ద హాల్స్ వుంటాయిగాని మా ఇల్లు చిన్నదిగా! అందులో పదిమందికన్నా ఎక్కువ పట్టరు!!"


"ఆ విషయాల గురించి నీకు దిగులెందుకు...ఇంటర్వ్యూ ఇక్కడే జరిపిద్దాము, రోజుకో పాతిక మందిని ఇంటర్వ్యూ చేస్తే ఓ వారానికల్లా మొదటి రౌండు పూర్తయ్యిపోతుంది..."

"మొదటి రౌండంటున్నావు? ఇంతకీ ఎన్ని రౌండ్లుంటాయి??" సరిగ్గా నే నడగాలనుకున్న ప్రశ్ననే వారి అడిగారు.

"అదంతా ఇప్పుడే చెప్పేస్తే ఎలా! అంతా ఓ నెలలోగా తేల్చేస్తాను. ఎటొచ్చీ మీరిద్దరూ కాస్త నే చెప్పిన రోజుల్లో ఇక్కడే వుండిపోవాలి" అంది రాధ

ఇద్దరం వెంటనే ఒప్పుకున్నాం! ఒప్పుకోక ఇంకేం చేస్తాం! నాకేమో వేరే ఏ ఉద్యోగము లేదాయె! వారికేమో లెక్చరర్ ఉద్యోగం వున్నా వారు పనిచేసే కాలేజీ విద్యార్థులు తమ కాలేజీ గోడలకు పసుపురంగులో సున్నం కొట్టకూడదనీ తెల్లరంగులోనే కొట్టాలని ఒక పార్టీ, నీలిరంగులోనే కొట్టాలని మరొక పార్టీ తీవ్రంగా పట్టుపట్టి సమ్మె మొదలు పెట్టి కాలేజీని మూయించేశారు. ఆ సమ్మె తీవ్రరూపం దాల్చి కమిటీలపై కమిటీలు ఏర్పడి ఆ సమ్మెను విరమింపజేయడానికి తేలిగ్గా ఇంకో రెండు నెలలన్నా పడతాయి! అందాకా వారికేం పనివుంది? మేమిద్దరమూ ఏ పని చేయకున్నా వాడికి జీతం వస్తుంది. నాకు రాదు. అంతే తేడా!

పది రోజుల తర్వాత రోజూ వారి మా




ఇంటికి వచ్చి నాతో, "రాజా! రేపట్నుండి వరుసగా ఆర్రోజులవరకు అమ్మాయిలను ఇంటర్వ్యూ చెయ్యాలి... కాబట్టి రోజూ పదింటికల్లా మా ఇంటికొచ్చేయి" అన్నాడు.

ఆ మర్నాడు వెళ్ళి రాధతో, "వదినా! మీరు నిజంగా నాకోసం చాలా శ్రమ పడుతున్నారు. వీరందరికి తేదీల వారిగా కాల్స్‌పంపడం, వీరికి కాఫీ, టిఫెన్లు ఏర్పాటు చేయడం...అబ్బా యిలా ఎన్నని చెప్పను..."

"ఇప్పుడేం చెప్పనక్కర్లేదుగానీ అంతా అయ్యాక ఒక్కసారే చెబుదువు గానిలే. కాస్త దర్జాగా వుండు మరి! ఈ ఆర్రోజులూ నువ్వు ఇంటర్వ్యూ కమిటీ మెంబరువి"అంది.

"కమిటీయా? ఇంకెవరున్నారు కమిటీలో?"

"మరేం ఖంగారు పడకు. నీవు, నేను, ఆయన మాత్రమే"నవ్వింది రాధ.

పదిన్నరకల్లా పదిహేనుమంది అమ్మాయిలు వచ్చేశారు.

ఆ పదిహేనుమందికి గ్రూప్ డిస్కషన్ పెట్టింది రాధ!

'పతినెలా సేవించాలి' అన్న విషయాన్ని అందరూ కలిసి చర్చించి ఓ గంట తర్వాత తేలిన సారాంశాన్ని తనకు రిపోర్టు చేయమంది.

ఓ రెండు నిమిషాల వరకు ఎవ్వరూ నోరెత్తలేదు. ఆ తర్వాత ఓ అమ్మాయి 'పతి కాళ్లకు రోజూ దండం పెట్టాలి...'అంది. వెంటనే మరో అమ్మాయి, 'ఛట్! అది పాత కాలం పద్ధతి. పతి గడ్డాన్ని రోజూ షేవ్ చేస్తే సేవ చేసినంత పుణ్యం'అంది 'షేవింగ్ ఏ మంగలైనా చేస్తాడు చక్కగా వండి పెడితే చాలు'అంది పాకశాస్త్ర ప్రవీణురాలు(కాబోలు) ఇలా ఒకరు చెప్పింది కాదంటూ తాము చెప్పిందే రైటంటూ ఓ గంట గడిచే సరికి అంతా ఒకరి జుట్టు మరొకరు పట్టుకునే స్థితికి వచ్చారు! ఆ అల్లర్లో ఓ అమ్మాయి పవరంకూడా వూడిపోయింది!

ఓ గంటసేపు కొట్టుకున్నా కూడా వాళ్ళు పతినెలా సేవించాలో తేల్చుకోలేక పోయారు! ఆ మధ్యాహ్నం వచ్చిన పదిమంది అమ్మాయిల బాచ్‌కూడా ఇలాగేచేసి నిరాశపరిచారు!

"ఈ వేళ వచ్చిన పాతిక మందిలో నీ కెవరైనా నచ్చారా రాజా!"అడిగింది హాస్యంగా.

ఆ వచ్చిన వాళ్లంతా నా కన్నా పెద్ద వాళ్లే! నేనేం జవాబు చెప్పాలి రాధకు!

"మన వాడికన్నా పెద్దవాళ్ళైన వారిని కూడా ఇంటర్వ్యూకి ఎందుకు పిలిచావు రాధా! వీళ్లలో ఏ ఒక్కరూ రాజుకు తగరని తెలిసి కూడా ఇవాళంతా ఇలా ఎందుకు వేస్టు చేశావు?..."అడిగారు వారి కాస్త సీరియస్‌గా!

"డిగ్రీ రాగానే మీకో వుద్యోగం దొరకడం వల్ల మీకు నిరుద్యోగుల మనస్తత్వం తెలీదు" అంటూ నా వంక తిరిగి, "నీ వప్లై చేసిన ప్రతిసారి 'వుద్యోగం వచ్చినా రాకున్నా కనీసం ఇంటర్వ్యూ కాలైనా వస్తే చాలు' అనుకునే వాడివి కదూ!..."అంది రాధ.

"మన మింకా నయం వదినా! కొన్ని కంపెనీలైతే తమ కంపెనీలోని వాడికి ప్రమోషన్‌పై ఆ తర్వాతి పోస్టు ఇవ్వాలని నిశ్చయించుకుని పత్రికల్లో ప్రకటనలు వేసి, వారాల తరబడి అందర్నీ ఇంటర్వ్యూ చేసి చివరికి



# ధర్మపథం

బులుసు వెంకట రమణయ్య

## వృత్రాసుర వృత్తాంతం

వేదిన పురాణ గాథలనుబట్టి ఇంద్రుడు మహాబలిష్ఠుడైన వృత్రాసురుణ్ణి చంపడానికి ఎంతో ప్రయత్నం చెయ్యవలసి వచ్చిందనీ, వృత్రుని పక్షీయులైన యాజకులు అతన్ని మోసగించి, యింద్రుని కనుకూలమైన రీతినే మంత్రాల నుచ్చరించి, అతనిని వధించడంలో ఇంద్రునికి తోడ్పడ్డారనీ తెలుస్తూ ఉన్నది.

తక్కిన గాథలలో వలెనే ఇందులో కూడా అంతరార్థ మున్నది.

ప్రకృతి సిద్ధాలై - ప్రజోపయుక్తా లయిన మహాపదార్థాలకు దేవత్వాన్ని ఆరోపించి, స్తుతించడం వేదకాలంనుంచీ వస్తూనే ఉన్నది. ఆ దేవతల ప్రతి ద్వంద్వులు దానవులుగా చెప్పబడేవారు కూడా.

ఈ వృత్రాసుర వృత్తాంతమున్నూ అట్టిదే! కథా రూపంలో ప్రకృతి విషయాలను గ్రంథస్థం చెయ్యడం మన ప్రాచీనుల పరిపాటి.

ప్రజల యీతి బాధలలో అనావృష్టి ఒకటి. వర్షాభావం వల్ల పంటలు పండవు. జనులు నీటికోసం తహతహలాడిపోతారు. ఈ అనావృష్టి నెలల సంఖ్యలోనే కాక ఏళ్ల సంఖ్యలో కూడా సంభవించవచ్చును. అట్టి స్థితిలో ప్రజలు వర్షాధిదేవతయైన ఇంద్రుణ్ణి ప్రార్థిస్తారు. ఆయన వారిని అనుగ్రహించి, వర్షం కురిపిస్తాడు.

నీల మేఘాలు ఆకాశాన్ని ఆవరించి ఉన్నపుడు విద్యుదాఘాతంవల్ల అవి శిథిలాలయి, వర్షం ధారదారలుగా కురుస్తుంది. ఆ కారుమేఘాలే వృత్రాసురుని సూచిస్తాయి. విద్యుదాఘాతం ఇంద్రుడు వృత్రుని సంహరించడానికి సూచకం. ఆ సంహారంవల్ల ప్రజలు ఆనందించారంటే ఎక్కువ వానలు కురిసి వారికి అధికమైన ఆనందం కలిగిందనీ, పంటలు పండి వారి కష్టాలు గట్టెక్కినవనీ భావించాలి. అంగిరసులు ఆ వర్షధారలను నేలపయి పడేటట్లు చేస్తారట! అంటే ఇంద్రుని గురువైన బృహస్పతి ఈ వృత్రసంహారానికి సలహా ఇచ్చి వుండవచ్చు.

వర్షాలకోసం యాగాలు చెయ్యడం, మంత్రవేత్తలు జపాలు చెయ్యడం ఇప్పుడున్నూ ఉన్నది కదా! వాటి మూలంగా వర్షాలు కురియడం కూడా ప్రత్యక్ష నిదర్శనమే!

వృత్రాసుర సంహారం విరివిగా వర్షాలు కురిసి, జనం కరువునుంచి విడుదల పొందడానికి సూచకమని చెప్పవలసి యున్నది.

---

తమ కంపెనీ వాడికే ఆ పోస్టునిచ్చుకుంటారు" అన్నాను.

ఆ తరువాతి ఐదు రోజులూ కూడా వచ్చిన వారినిదే విషయంపై చర్చించమంది రాధ. ఓ అమ్మాయైతే "ఈ విషయంపై నే నిప్పటికే పది కథలు, రెండు నవలలు రాశాను. మీరు చదవలేదా!" అనేసింది. ఆ రోజు సాయంత్రం వారంతా వెళ్ళిపోయాక "నువ్వెవరినైనా చేసుకోగానీ ఆ రచయిత్రిని మాత్రం చేసికోకురా" అంటూ చారి చెప్పసాగాడు, "ఈ రచయిత్రిని నేను కున్నావనుకో రేపు నీ వామెను కోపంగా చూస్తే, వంటలో కారమెక్కువైదంటే ఇక చూసుకో నీమీద నీ దుష్టత్వం మీద వరుసగా పది కథలు రాసి పడేస్తుంది...కొంప తీసి ఎప్పుడైనా తిట్టావనుకో నిన్నే వీలన్‌గా పెట్టి ఓనవలనే రాసేస్తుంది..స్వానుభవంపై చెబుతున్నా విను."

అప్పుడు రాధ మాకు నిజంగానే ఉప్పులేని వుప్మా, చక్కెరలేని టీ ఇచ్చింది!

## వధువు కావలెను !

ఇంకో రోజున ఓ అమ్మాయి "అసలు పతిసేవేమిటి నాన్‌సెన్స్. తరతరాలుగా ఇలా చేసే మన స్త్రీలు పురుషులకు బానిసలై పోయారు! ఇకమీద స్త్రీ లోకమంతా మేల్కొని పురుషులచేత 'పత్నీసేవ' చేయించుకోవాలి!" అంది 'ఉమెన్స్ లిబ్' మీద ఆమె రాసిన పది వ్యాసాలు వివిధ ఆంగ్లపత్రికల్లో వచ్చాయని ఆ తర్వాత తెలిసింది!

ఇలా జరీ చీరలను, బంగారు గాజులను, టెరిలీన్ చీరలను, వెంకటగిరి గద్వాల్ వగైరా వగైరా చీరలను - పోనీ టెయిల్స్, పేరు సరిగ్గా తెలియని గోపురాల్లాటి ముడులను, సాధనా కట్‌లను, మట్టెలను, ఉంగీలను, పరికిణీలను, స్లీవ్‌లెస్‌లను, ఏంకిలెట్లను, ఇంకా ఎన్నెన్నో కనిపించి కనిపించకుండావున్న అందాలన్నింటినీ చూస్తుంటే ఇట్టే ఆరోజులూ గడిచిపోయాయి!

రెండో రౌండుకు అర్హులుగా కేవలం ముగ్గురమ్మాయిలు మాత్రమే మిగిలారు! ముగ్గురూ అందగత్తెలే! ముగ్గురూ గ్రాడ్యుయేట్లే! ముగ్గురి తండ్రులు 'పెద్ద పొజిషన్‌'లో వున్నవాళ్ళే! మరోవారం గడిచాక ఓ రోజున ఆ ముగ్గుర్ని పిలిపించి వారిచేత వంటింపి, బట్టలు వుతికించి, ఇంకా ఇలాంటి బోల్డు పనులు చేయించింది రాధ. పాపం! ముగ్గురూ చెప్పిన పనులన్నీ చక్కగా చేశారు.

సాయంత్రం నాన్న పేరు కాసీ టిఫిన్లు సేవించాక ముగ్గుర్నీ అసలు విషయాన్ని సూటిగా అడిగింది రాధ.

"మీ ముగ్గురి తండ్రులు ఇంకొకరికి మంచి వుద్యోగం ఇప్పించే స్థితిలోనే వున్నారు గదా! మరి మీ కాబోయే శ్రీవారికి వారు ఉద్యోగం ఇప్పించగలరా?"

వెంటనే ఒకమ్మాయి ముఖం చిట్లించి, "ఛా! మానాన్న అలాంటివారు కాదండి. అధికార దుర్వినియోగం చేయడు..." అంది.

"నా కాబోయే శ్రీవారు తనంతతాను ఉద్యోగం సంపాదించుకోవాలి గాని మామగార్ని

అడిగి ఉద్యోగం వేయించుకోడం సిగ్గుచేటు కాదుటండీ! నా కలాంటిది ఇష్టముండదు" అనేసింది రెండో అమ్మాయి.

"అల్లుడికి ఉద్యోగంలేదంటే మానాన్నకు నామోషీ గదండీ! వెంటనే అతగాడికో మంచి ఉద్యోగం ఇప్పించేస్తాడు మా నాన్న" అంది మూడో అమ్మాయి గర్వంగా!

ముగ్గురమ్మాయిలూ వెళ్ళిపోయాక, అధికార దుర్వినియోగం చేయడం ఇష్టపడని వాడి కూతురిగా పుట్టిన నేరానికి మొదటి అమ్మాయిని, మొగుడికుద్యోగం వేయించమని కన్నతండ్రిని అడుగనంత స్వాభిమానం వున్న నేరానికి రెండో అమ్మాయిని మూడో రౌండుకు అనర్హులుగా నిశ్చయం చేశాము!

ఇక మూడో రౌండుకు మిగిలిందా మూడో అమ్మాయి మాత్రమే గాబట్టి మూర్ఛోజిల తర్వాత రాధ ఆ అమ్మాయిని పిలిచింది మా నిర్ణయం వినిపించడానికి.

"నీవు నాకు నచ్చావు..." అని అనడానికి సిగ్గుపడి చారి వైపు చూశాను– ఆ అమ్మాయికి మా నిర్ణయం వినిపించమన్నట్టుగా.

అప్పుడు చారి మందహాసంతో ఆ అమ్మాయిని చూస్తూ, "మీరు మాకు నచ్చారండీ" అంటూ ఏదో అనబోయేసరికి, "మీరు నాకు మరీ బాగా నచ్చారండీ. మీకిప్పుడు నిజంగా ఏ ఉద్యోగమూ లేకుండా వుంటే మన పెళ్ళయ్యాక మీకోమంచి ఉద్యోగం వేయించేస్తాను. అన్నట్టు ... మీరు మా యింటికెప్పుడొస్తున్నారు అన్నయ్యగారూ...మీరు కూడా రావాలి అక్కయ్యా..." అంటూ నన్నాదరమూ అడిగేసరికి ముగ్గురమూ తెల్లబోయాము! మేమెందుకలాగయ్యామో లేక ఆ అమ్మాయీ తెల్లబోయింది.

## డాక్టర్ సలహాలు — డా॥ కె. వెంకటేశ్వరరావు

### టి ఎస్—అంభారీపేట

నాకు ఎంత అన్నము తినినను, నా శరీరము జబ్బు చేసినట్లు వుంటుంది. కాళ్ళు చేతులు గుంజుతుంటాయి. ఎన్ని మందులు వాడినా ఫలితము కన్పించలేదు.

అన్నం తినటంలో—పరిమాణం ఎంత అన్నది లెఖ్ఖలోకి రాదు. "గంగిగోవు పాలు గరిటెడైనను చాలు" అన్నట్లుగా మన శరీరానికి కావలసిన పోషక పదార్థాలను తగు ప్రమాణంలో ఇవ్వగల ఆహార పదార్థాలు—మితంగా తిన్నా ఎక్కువ బలం చేకూరుతుంది.

నాగరికత వెర్రితలలు వేస్తూ, మన పాత సాంప్రదాయాలను (కనీసం— ఆహార విషయాలలో) తోసి పుచ్చుతున్న— "డబుల్ పాలిష్ బియ్యం"— ఒక మర్యాద చిహ్నంగా మారిన ఈ రోజుల్లో, మన ఇంట్లో దొరికే మునగాకు కన్నా, కిలో రూపాయికి కొని వేయించిన బంగాళా దుంపల కూర గృహస్థుని విలువ పెంచే ఈ రోజుల్లో— ప్రతివారూ, కాళ్ళు పీకటం, 30 సం. కు ముసలివారులాగా కనబడటం, టానిక్‌ల మీద కు ఎగబాకటం, అవి ఫలించకపోతే నిరాశ, నిస్పృహ చెందటం జరుగుతున్నది. మీరు పై మాటి దృష్ట్యా ఆహార విషయాలకు తగు శ్రద్ధ చూపండి.

### పి.ఎస్—కర్నూలు

మా అబ్బాయికి 6 వ నెల. ఆరోగ్యముగా వున్నాడు. కొన్ని రోజులనుండి బుగ్గలపై తెల్లని మచ్చలు కన్పించుచున్నవి. మచ్చలు రావటానికి కారణము, మందులు తెలియచేయండి.

6 నెలల పాపలను, ముద్దొచ్చేవారి చేష్టలను చూడాలని చూసి ఆనందించేవారు మనలో కొందరు మాత్రమే! ప్రతివారూ—ఆ పాపలను, చేతులలోకి తీసుకుని, తమ నోటిలోని లాలాజలమంతా పాపకు తగిలేలా ముద్దాడితే గాని వారికితృప్తిగా వుండదు. ఒక్కోసారి పాపను తీసుకుని ముద్దాడకపోతే, పాప తలిదండ్రులకు కోపంరావటం, వారే నిష్ఠూరంగా మాట్లాడటంకూడా నిజమే! మరి కొందరు, పిల్లలను గిల్లి ఏడిపించటం, ఎగురవేయటం చేసి ఆనందిస్తారు.

ఇలా 'లాలాజలం' (ఎంగిలి) పలువురిది పాప మృదువైన, చర్మం పై పడిల జలంలోని 'ఫంగస్' చర్మానికి ప్రవేశించటం వల్ల ఈ తెల్లమచ్చలు, బుగ్గల మీద ఏర్పడతాయి "కెనలాగ్—" —పై పూతకి, గ్రైసో ఎఫ్ రోజుకి 1 వంతున 10 రోజులువాడండి.

### ఎమ్. ఆర్ — ఖమ్మం

నేను చాలా రోజులుగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాను. దగ్గరిలో వున్న సర్జన్లకు చూపించాను. మందులు వాడినా తగ్గలేదు. ఆపరేషన్ చెయ్యాలన్నారు. ఆపరేషన్ చేయించుకుంటే ఏమైనా ప్రమాదమా?

కడుపులో నెప్పి అనేది దీర్ఘకాలంగా ఉంటూ వస్తున్నప్పుడు— మందుల ద్వారా తగ్గనపుడు శస్త్రచికిత్స మాత్రమే శరణ్యం అవుతుంది. చంద్రుని మీద కాలూనిన మానవ వైజ్ఞానిక యుగంలో, వైద్య శాస్త్రం నానాటికి ముందంజ వేస్తున్న ప్రస్తుతపరిస్థితిలో, మీ కడుపునెప్పికి, ఆపరేషన్ చేయించుకోటం— ఏమంత ప్రమాదం కాదు. ఏదైనా మానవాతీత కారణాల వల్ల, అనాంతరం సంభవించితే తప్ప మామూలు పరిస్థితులలో ఈ శస్త్రచికిత్సవల్ల ప్రమాదం ఏర్పడటం జరుగదు.

### కె. వి. ఎల్—వైజాగ్

మా వారి వయస్సు 27 సం. లు. వివాహమై 2 సం. లు అయినది. వారికి కొంచము పొట్ట వచ్చినది. పొట్ట వచ్చినవాళ్ళు బంగాళ దుంప, చిలకడదుంప తినకూడదని ఎవరో చెప్పారు. పొట్ట వచ్చిన వాళ్ళు ఏమేమి తినకూడదో తెల్పండి

పొట్ట రావటానికి, మీరు వ్రాసిన దుంపలకి సంబంధం ఏమిటో తెలియక నా దుంప తెగుతోంది.

పొట్ట రావటానికి, కడుపు మీది కండరాల పటుత్వం తగ్గటం, కడుపు లోపల భాగంలో క్రొవ్వు పదార్థం చేరటం, ఇంకా మరికొన్ని కారణాలు.

దుంపకూరలు—పిండి పదార్థాలనుమాత్రమే ఎక్కువగా కలిగి ఉంటాయి. కాని శరీరంలోని కాలేయంలో ఈ పిండి పదార్థాలను క్రొవ్వుగా మార్చే అవకాశం ఉంది.

నూనె, నెయ్యి తగ్గించి, రోజూ రెండు పూటలా, 2 మైళ్ళు నడిచి, ఆహారం పరిమాణం తగ్గిస్తే దానంతట అదే పోతుంది.

